నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,15 అక్టోబర్ 2024 8 పేజీలు

## తూర్పు కాపులకు ఓ.బి.సి. రిజర్వేషన్‌లు కల్పించాలి

- కేంద్ర మంత్రి శ్రీనివాస్‌వర్మకు
తూర్పు కాపు సంఘం నాయకుల వినతి



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర మినహా మిగిలిన జిల్లాల్లో ఉన్న తూర్పు కాపులను ఓ.బి.సి. జాబితాలో చేర్చాలని కోరుతూ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను సోమవారం తూర్పుకాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం నాయకులు మంత్రి నివాసంలో కలసి వినతిపత్రం అందజేశారు. 2020లో పార్లమెంటు చట్టం ద్వారాఏవర్గాలను ఓ.బి.సి.జాబితాలో చేర్చాలో ఆయారాష్ట్రాలుస్వయంగా నిర్ణయించు కునే అధికారం కల్పించబడింది,"అని తూర్పుకాపు నాయకులు తెలిపారు.ఆ తర్వాత 2022లో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని జిల్లాల్లో తూర్పు కాపులకు ఓ.బి.సి. రిజర్వేషన్‌వర్తింపజేయాలని తీర్మానం చేసింది. అయినప్పటికీ, తూర్పు కాపులకు ఇంకాపూర్తిస్థాయిలో రిజర్వేషన్‌లభించలేదని

- తరువాయి 2లో..

### 144 మద్యం దుకాణాలకు పూర్తయిన

# లాటరీ ప్రక్రియ





- లాటరీ ప్రక్రియను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి
- జిల్లాలో 144 మద్యం దుకాణాలకు 5,499 దరఖాస్తులు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ కె. వెట్రిసెల్వి వెల్లడించారు. సోమవారం ఉదయం స్థానిక చలసాని గార్డెన్స్ లో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీడిప్ ప్రక్రియను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఉదయం 8 గంటల ప్రారంభమైన లక్కీడిప్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పీ.ధాత్రిరెడ్డిఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రశాంతంగా నిర్వహించిన దుకాణాల లక్కీడిప్ ప్రక్రియ మధ్యాహ్నం 4 గంటల వరకు కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శంగా మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. పూర్తి ప్రక్రియను వీడియోగ్రఫితో చిత్రీకరించినట్లు చెప్పారు. ఆయా షాపులకు టెండర్లు దాఖలు చేసిన దరఖాస్తుదారుల సమక్షంలోనే లక్కీడిప్ తీసి షాపు దక్కించుకున్న వారి పేరునుప్రకటించినట్లుకలెక్టర్ చెప్పారు.జిల్లాలో144మద్యం దుకాణాలకు 5,499మంది టెండర్లు దాఖలు చేయగా, 144 మద్యం షాపులకు లక్కీడిప్ ద్వారా 144మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ.ఆవులయ్య, అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్య చంద్రరావు,ఇన్చార్జి డిఆర్‌ఓ దేవకీదేవి,ఏలూరు ఆర్డీవో అచ్యుత్‌అంబరీష్, డిఎస్‌డి.శ్రవణ్‌కుమార్,

- తరువాయి 2లో..

### ప.గో.జిల్లాలో ప్రశాంతంగా మద్యం షాపులకు

# లాటరీలు

- 175 మద్యం షాపులకు
5,627 దరఖాస్తులు దాఖలు





**భీమవరం,మేజర్‌న్యూస్:** లాటరీ ద్వారా సోమవారం ఎంపిక చేసిన 175 మద్యం షాపులకు లైసెన్స్ ఫీజులో ఆరవ వంతు రూ.19.25 కోట్లు జమ అయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీలో మద్యం షాపులు ఎంపిక ప్రక్రియను అర్జీదారుల సమక్షంలో అత్యంత పారదర్శకంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

- తరువాయి 2లో..

### బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం

# ఎన్డీఏతోనే సాధ్యం

- గోరింటాడ,సగం చెరువు గ్రామాలు నుండి పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు ప్రారంభం
- రెండు అతి చిన్న గ్రామాలకు ఒక్కరోజులోనే రూ. 2 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు నియోజకవర్గం గోరింటాడ, సగంచెరువు గ్రామాలలో పల్లె పండుగ –పంచాయతీ వారోత్సవాలులాంఛనంగా ప్రారంభించి, రూ.2కోట్లు రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రినిమ్మల రామా నాయుడు శ్రీకారంచుట్టారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పూజ్యబాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ ప్రభుత్వంతో సాధ్య మవుతుందని, రానున్న కాలంలో పల్లెసీమలు రూపు రేఖలు మారబోతున్నాయని అన్నారు. అతిచిన్న రెండు గ్రామాలకుఒక్కరోజులో రూ.2కోట్లఅభివృద్ధి పనులకు శ్రీకారం చేసుకోవడంఅంటేముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యం అన్నారు.ఒకే రోజు 13326 పంచాయితీ గ్రామాలకు

- తరువాయి 2లో..

# నూజివీడులో డా.సూరి భగవంతం స్మారక కేంద్రం

- నాగాయలంకలో బాలిస్టిక్ లాంచింగ్ పాడ్‌కు కేంద్రం ఆమోదం
- రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచారశాఖా మంత్రి పార్థసారథి





**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** భారత రక్షణ క్షిపణీ రంగంలో ప్రపంచంలో మొదటి మూడు స్థానాలలో భారతదేశం నిలపడంలో డా.సూరి భగవంతం పాత్ర ఎంతో ప్రముఖమైనదని,అటువంటి వ్యక్తి మన ప్రాంతం వారు కావడం మనకెంతో గర్వకారణమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. శ్రీ శోభనాద్రి లక్ష్మీ నరసింహ వేద శాస్త్ర పాఠశాల ఆవరణలో డిఆర్డిఓ పూర్వపు డైరెక్టర్ జనరల్, రక్షణ శాఖా మంత్రి పూర్వ శాస్త్ర విజ్ఞాన సలహాదారు డా.సూరి భగవంతం 115వ జయంతి సందర్భంగా డా.సూరి భగవంతం కాంస్యవిగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, డిఆర్డిఓ పూర్వపు చైర్మన్ డా.జి.సతీష్‌రెడ్డిలతో

- తరువాయి 2లో..

# నూజివీడులో డా.సూరి భగవంతం స్మారక కేంద్రం

మొదటిపేజీ తరువాయి

కలిసి మంత్రి పార్థసారథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ దేశ రక్షణ శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచపటంలో భారత దేశం ప్రముఖ స్థానంలో నిలపడంతో భారత మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం,డా.సూరి భగవంతం వంటి వారు వేసిన పునాదులేనన్నారు. 130 కోట్ల మంది భారతీయులు భయం లేకుండా జీవిస్తున్నామంటే ఇటువంటి మహనీయులు దేశరక్షణ కు చేసిన కృషే కారణమన్నారు. అటువంటి వారి జీవితాలను ప్రతీ ఒక్కరూ స్మరించుకునేలా వారి జీవిత విశేషాలు తెలియజేసే విధంగా నూజివీడులో డా.సూరి భగవంతం స్మారక కేంద్రాన్ని పెద్దస్థాయిలో ఏర్పాటు చేస్తానని, ఈ కేంద్రంలో డా.సూరి భగవంతం జీవిత చరిత్ర,వారు రక్షణ శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధించిన విజయాలు ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా సమాచారాన్ని అందుబాటులో ఉంచుతామన్నారు.వారిఖ్యాతిదిగంతాలువ్యాపించేలాచర్యలు తీసుకుంటాన న్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో విశిష్ట కృషి చేసిన వారిని ప్రతీ సంవత్సరం ఎంపిక చేసి,డా.సూరి భగవంతం పేరుమీదుగా అవార్డు ప్రధానం చేసేందుకు ట్రస్ట్ నెలకొల్పాలన్నారు. ఇందుకు తాను 5 లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తున్నామని మంత్రి తెలియజేసారు. దేశ రక్షణలో ప్రధానపాత్ర వహించే బాలిస్టిక్ లాంచింగ్ పాడ్ మన రాష్ట్రంలోని కృష్ణా జిల్లా నాగాయలంక సమీపంలో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని, ఇందుకు కృషి చేసిన డిఆర్డిఓ పూర్వపు చైర్మన్ డా.జి.సతీష్ రెడ్డిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. శ్రీ శోభనాద్రి లక్ష్మీ నరసింహ వేద శాస్త్ర పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని, పాఠశాల ప్రతినిధులు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మన తెలుగుజాతితో జన్మించిన మహనీయులను మనం గుర్తించి, వారికి జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. డా.సూరి భగవంతం నోబుల్ బహుమతి గ్రహీత డా.సి.వి. రామన్ ప్రియ శిష్యులని, బెంగుళూరు లోని టాటా ఏరోస్పేస్ రక్షణ సంస్థకు డా.సి.వి.రామన్ అనంతరం డైరెక్టర్ అయ్యారన్నారు. డా.సూరి భగవంతం నిర్వహించిన పదవులను వారి అనంతరం డిఆర్డిఓ పూర్వపు చైర్మన్ డా.జి.సతీష్ రెడ్డి నిర్వహించారన్నారు. నాగాయలంక కు రాకెట్ ప్రయోగ కేంద్రం ను కేంద్ర ప్రభుత్వం మంజూరుచేయడంలో డా.సతీష్ రెడ్డి పాత్ర ప్రధానమైనదని,ఈ కేంద్రం ఏర్పాటుతో కృష్ణా జిల్లా దశ,దిశ మారుతుందన్నారు. డిఆర్డిఓ పూర్వపు చైర్మన్ ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా చైర్మన్ డా.జి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ డా.సూరి భగవంతం 1961లో 9 సంవత్సరంపాటు కేంద్ర రక్షణ పరిశోధన,అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పనిచేశారన్నారు. మన సరిహద్దుల్లో ఉన్న శత్రుదేశాల నుండి మన దేశానికి ముప్పు వాటిల్లకుండా హిమాలయాల్లో,ఈశాన్య రాష్ట్రాలైన లెహ్, అరుణాచల్ ప్రదేశ్ లలో రక్షణ వ్యవస్థకు సంబంధించి ప్రయోగశాలలను ఆరోజుల్లోనే ఏర్పాటు చేశారన్నారు. రక్షణ శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో ముందు వరసలో నిలబెట్టిన ఘనత డా.సూరి భగవంతంకు దక్కుతుందన్నారు. ఆయన హయాంలో 25 ప్రయోగశాలలు ఏర్పాటుచేశారన్నారు. డా.సూరి భగవంతం ఎంతో ముందు చూపుతో దేశ రక్షణ వ్యవస్థను పటిష్టం చేసే దిశగా చర్యలు తీసుకున్నారని, మన దేశం రక్షణ పరికరాలను దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి చేరుకోవడంలో డా.సూరి భగవంతం పాత్ర ప్రముఖమైనదన్నారు. 2023-24 సంవత్సరంలో 24వేలకోట్లరూపాయలవిలువైన ఆయుధాలను విదేశాలకుఎగుమతి చేశామని,ఇందుకు డా.సూరి భగవంతం రక్షణ శాస్త్ర సాంకేతిక రంగంలో వేసిన బీజమే కారణమన్నారు. అనంతరం డా.సూరి భగవంతం జీవిత చరిత్రపై ప్రచురించిన 'వైజ్ఞానిక క్రాంతికిరణం' బ్రోచర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా డా.సతీష్ రెడ్డిని, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, తదితరులను మంత్రి సన్మానించారు. అనంతరం డా.సతీష్ రెడ్డి మంత్రి కొలుసు పార్థసారథిని పూలమాల,దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి వేద పాఠశాల ఆవరణలో గోపూజ చేశారు. ఈ కార్యక్రమంలో డా.సూరి భగవంతం ఫౌండేషన్ ఫౌండర్,డైరెక్టర్ ఎస్.బి.రామ్,నేషనల్ బుక్ ట్రస్ట్ సభ్యులు జి.వల్లీశ్వర్,నూజివీడు ఆర్డీఓ వాణి,పంచాయతీ రాజ్ ఈ ఈ బాపురెడ్డి,వేద పాఠశాల కార్యవర్గ సభ్యులు సూరి శర్మ,సలాక రఘునాథ శర్మ,దోర్బల ప్రభాకర శర్మ, ప్రభృతులు పాల్గొన్నారు.

# ప.గో.జిల్లాలో ప్రశాంతంగా మద్యం షాపులకు లాటరీలు

మొదటిపేజీ తరువాయి

పెద్దఅమిరం నిర్మలాదేవి ఫంక్షన్ హాల్ నందు జిల్లాలోని 175 మద్యం షాపులకు లాటరీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఉదయం8 గంటలకే ప్రారంభమైన లాటరీ ప్రక్రియ మధ్యాహ్నం 2గంటల వరకు కొనసాగించి పూర్తి చేయడం జరిగింది.లాటరీ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి టోకెన్ల ద్వారా స్వయంగా లాటరీ తీయడం జరిగింది. తొలుత భీమవరం స్టేషన్ పరిధిలోని మద్యం షాపులకు లాటరీ ప్రక్రియను ప్రారంభించి తణుకు స్టేషన్ పరిధిలోని మద్యం షాపుల లాటరీ ప్రక్రియతో ముగించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ 2024-2026కు జిల్లాలో మద్యం షాపుల కేటాయింపు కోసం లాటరీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 175 మద్యం షాపుల కోసం మొత్తం 5,627 దరఖాస్తులు దాఖలు అయ్యాయని, ఒక్కొక్క దరఖాస్తుకు రెండు లక్షల రూపాయలు చొప్పున రూ.112.54 కోట్లు దరఖాస్తు రుసుము వసూలు అయిందన్నారు. ఈరోజు నిర్వహించిన లాటరీ ద్వారా ఎంపిక చేసిన 175 మద్యం షాపులకు లైసెన్స్ ఫీజులో ఆరవ వంతు రూ.19.25 కోట్లు జమ అయినట్లు తెలిపారు. భీమవరం స్టేషన్ పరిధిలోని 40 దుఖాణాలకు 1,287 దరఖాస్తులు, తణుకు స్టేషన్ పరిధిలోని 33 దుఖాణాలకు 877 దరఖాస్తులు, తాడేపల్లిగూడెం స్టేషన్ పరిధిలోని 36 దుఖాణాలకు 1,224 దరఖాస్తులు,పాలకొల్లు స్టేషన్ పరిధిలోని 19 దుఖాణాలకు 873 దరఖాస్తులు, నరసాపురం స్టేషన్ పరిధిలోని 24 దుఖాణాలకు 958 దరఖాస్తులు, ఆకివీడు స్టేషన్ పరిధిలోని 23 దుకాణాలకు 408 దరఖాస్తులు అందాయన్నారు. అత్యంత పారదర్శకంగా అర్జీదారుల సమక్షంలో లాటరీ నిర్వహించడం జరిగిందని,మొత్తం ప్రక్రియ వీడియో లైవ్ స్ట్రీమింగ్ ఇవ్వడంతోపాటు, పక్కాగా రికార్డ్ చేయడం జరిగిందని తెలిపారు. లాటరీ నిర్వహణ ప్రక్రియలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రభు కుమార్,జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు ,జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ డా.ఆర్.ఎస్ కుమారేశ్వరన్, డిపో మేనేజర్ రంగారెడ్డి,సహాయ ఎక్సైజ్ అధికారి ప్రసాద్ రెడ్డి, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి,తాడేపల్లిగూడెం ఆర్డీవో వై.భవాని శంకరి,డి.ఎస్.పి ఆర్.జి జై సూర్య, ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## 144 మద్యం దుకాణాలకు
# పూర్తయిన లాటరీ ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి

పిజడ్పీసీఈవో కె.సుబ్బారావు,డి ఆర్‌డిఏ పిడి ఆర్.విజయ రాజు,డిఎస్ వో ఆర్ఎస్ఎస్ రాజు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం.ముక్కంటి, కె.భాస్కర్ తహసీల్దార్ శేషగిరి,ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

– **మద్యం దుకాణాల వివరాలు** – ఏలూరు అర్బన్ 21,ఏలూరు రూరల్ 4,దెందులూరు మండలం 4,పెదపాడు మండలం 11,చింతలపూడి నగర పంచాయతీ 2,చింతలపూడి రూరల్ 3,కామవరపుకోట మండలం 4,లింగపాలెం మండలం 4,టి.నరసాపురం మండలం 3,భీమడోలు మండలం 7,ద్వారక తిరుమల మండలం 5,ఉంగుటూరు మండలం 7,నిడమర్రు మండలం 3,జంగారెడ్డిగూడెం అర్బన్ 7, జంగారెడ్డిగూడెం రూరల్ 4, కుక్కునూరు మండలం 02, పోలవరం మండలం 3, కొయ్యలగూడెం మండలం 5, కైకలూరు మండలం 14, ముదినేపల్లి మండలం 5, మండవల్లి మండలం 3,నూజివీడు అర్బన్ 3,నూజివీడు రూరల్ 4,ఆగిరిపల్లి మండలం 4,చాట్రాయి మండలం 2,ముసునూరు మండలం 3, జీలుగుమిల్లి మండలం 2,వేలేరుపాడు మండలం 01 బుట్టాయిగూడెం మండలం 4 షాపులకు లాటరీ విధానంలో మద్యం దుకాణాలు కేటాయింపు జరిగాయి.

# తూర్పు కాపులకు ఓ.బి.సి. రిజర్వేషన్‌లు కల్పించాలి

మొదటిపేజీ తరువాయి


వారుఆవేదనవ్యక్తంచేశారు.2023సెప్టెంబర్ 13న యన్.సి.బి.సి. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ లో అన్ని జిల్లాల్లో తూర్పు కాపులను ఓ.బి.సి. జాబితాలో చేర్చడానికి నిర్ణయం తీసుకున్నారు. సంబంధిత శాఖ కూడా ఎటువంటి న్యాయసంబంధ సమస్యలు లేవని చెప్పినా, తగిన చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోంది అని సంఘ నాయకులు తెలిపారు.వినతిపత్రం అందుకున్న కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ఈవిషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తానని సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం నాయకులు లోపింటి చిరంజీవి, గేదెల శ్రీనివాసు, పొట్నూరి రమేష్, చీర సత్తిబాబు, బైరెడ్డి శ్రీనివాస్, కోరాడ సూరిబాబు, పైలా శేఖర్, మీసాల నరసింహులు, నడికుడి శ్రీను తదితరులు పాల్గొన్నారు. తూర్పు కాపుల హక్కుల కోసం మరింత వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి అని నాయకులు కోరారు.

# బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఎన్డీఏతోనే సాధ్యం

మొదటిపేజీ తరువాయి

అభివృద్ధిపనులుకై తీర్మానాలుచేయడందేశచరిత్రలో చారిత్రాత్మకం అన్నారు.వారం రోజులు పాటు జరిగే పల్లె పండుగలో రూ 4500 కోట్లతో 30వేలపనులు చేపడుతున్నా మన్నారు.గ్రామ గ్రామాన ఇంటింటికి 3వేల కిలోమీటర్ల సిసి రహదారులు సంక్రాంతి లోపుగా పూర్తిచేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీలను నిర్వీర్యం చేసిసర్పం చులను భిక్షాటన చేసేలా చేస్తే నేటి ప్రభుత్వం పంచాయతీల ఆర్థిక పరిపుష్టినిపెంచిపాలకవర్గాన్నిగౌరవంగా తలెత్తుకు నేలా చేస్తున్నామని ఇది ప్రజా ప్రభుత్వం అన్నారు.గత ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులను ప్రక్క దారి మళ్లించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు. 120 రోజుల పాలనలో ఒకేసారి పింఛన్లను పెంచి మూడు నెలలు బకాయిలతో నగదును ప్రతి ఇంటికి వెళ్ళి పంపిణీ చేశామన్నారు. ల్యాండు టైటిలింగు రద్దు, 200 అన్నా క్యాంటీన్లు ప్రారంభించి నిరుపేదలకు కేవలం 15 రూపాయలకే మూడు పూటలూ భోజనం పెడుతున్నామన్నారు.మా హయాంలో ఒక హెక్టారుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 20 వేల రూపాయలు ఉంటే గత ప్రభుత్వం రూ.16 వేలకు రూపాయలకు తగ్గించిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక హెక్టరుకు ఇన్పుట్ సబ్సిడీ రూ25వేల రూపాయలకు పెంచామన్నారు.డీఎస్సీ ద్వారా 16,500 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. గత ప్రభుత్వం వందరోజుల పాలనలో కేవలం 250 రూపాయలు పింఛన్లు మాత్రమే పెంచారని, మన 100 రోజులు పాలనలో ఎన్నో కార్యక్రమాలు చేసామన్నారు. గ్రామాల్లో త్రాగునీటికి,రహదారులకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి గ్రామాలకు మహర్దశ తీసుకువస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇలు పి.శ్రీనివాస రావు, కలవకొలను దుర్గా రామస్వామి, డిప్యూటీ తహశీల్దారు జి.నరేష్ కుమార్, ఈవోపీఆర్డి టి.మూర్తి బాబు,ఏఇలు వర్ధనపుశ్యాంబాబు,వి.వి.రమణ, గ్రామ సర్పంచులు మండేల పావని, కదలి నాగమణి, యంపిటిసి సభ్యురాలు మామిడిశెట్టి లలిత కుమారి,నాయకులు కోడి విజయ భాస్కర్, కోడి విజయలక్ష్మి,పాముల రజనీ కుమార్, పెనుమత్స రామభద్రి రాజు,రుద్రరాజు సూర్యనారాయణరాజు,పొట్నూరి శ్రీనివాస రావు,పీతలశ్రీనివాసు,ఇంటి శ్రీరాములు, నెక్కంటి ఆదినారాయణ, మండేల త్రిమూర్తులు,గ్రామ సచివాలయ సిబ్బంది,గ్రామ నాయకులు,ఎక్కువ సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

## మాలాధారణ చేయటం శుభప్రదం



**కామవరపుకోట,మేజర్‌న్యూస్** : మాలాధారణ చేయటం శుభప్రదమని రూపాయి గురు స్వామి అన్నారు. స్థానిక వీరభద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భిక్షా కార్యక్రమానికి అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా రూపాయి గురు స్వామి మాట్లాడుతూ మాలాధారణ చేయాలనుకుని ఆర్థిక ఇబ్బందుల కారణంగా శబరిమలై వెళ్లలేని స్వాములకు తన వంతుగా ట్రైన్ టికెట్లు, ఖర్చులు నిమిత్తం నగదు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే తూర్పు ఎడవెల్లి, పుట్లగట్లగూడెం స్వాములకు వచ్చే నెలలో శబరిమలైకు ఉచిత బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాలాధారణ చేసిన స్వాములకు అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు చేయటం చాలా ఆదర్శనీయమన్నారు. సోమవారం 250 మంది స్వాములు భిక్ష స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కడిపి పాపారావు, బొల్లు సత్యనారాయణ (బిఎస్ఎన్),వీరమల్ల మధు,నందూరు ప్రభాకర్, గాదాపు మోహన్, మారం బుజ్జి, ముత్తంశెట్టి సాయి కృష్ణ,కానూరుబద్రి,కానూరు సతీష్, నందూరుభాను,కాకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారి పట్ల అప్రమత్తత



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్,అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్‌సూర్యచంద్రరావు,ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమము నిర్వహించారు. ఈ పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుండి ఫిర్యాదిదారులు వచ్చి ఇచ్చిన ఫిర్యాదులలో ఇద్దరు వ్యక్తులు జిల్లా ఎస్పీ కి వారికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఒక్కొక్కరి వద్ద నుండి 3 లక్షల రూపాయలు చొప్పున వసూలు చేసి ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసిన అతనిపై చర్యలు తీసుకోమని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు కొరకు దళారులు మాటలు నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ ఉద్యోగాలు రావాలి అంటే ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తారని దానికి ప్రామాణిక పరీక్షలను నిర్వహించి సదరు పరీక్షలలో ఉత్తీర్ణత సాధిస్తేనే ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని డబ్బులు ఇస్తే ఉద్యోగాలు లభించవని వివరించారు. ఎవరైనా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని చెపితే వారి వివరాలను మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు తెలియచేస్తే ఆ వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన సుమారు 45 ఫిర్యాదులు అన్నింటి పై సత్వరమే చట్ట ప్రకారం ఫిర్యాదిదారులు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ ,అదనపు ఎస్పీ అడ్మిన్ ఫోన్ లో మాటలాడి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బ్యాంక్ అధికారులు అంటూ ఫోను చేసి కేవైసీ అర్జెంటుగా చేయాలని లేకపోతే మీ బ్యాంకులో మీ ఖాతా తొలగిస్తారు అని తెలియ చేస్తూ ఓటీపీ తెలియ చేయాలని ఎవరికైనా అటువంటి ఫోన్ కాల్స్ వస్తే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ గాని లేదా దయల్ 112 కు సమాచారం అందించాలని సూచించారు.

# నేత్రపర్వం అమ్మవారి గ్రామోత్సవం





ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: మండలం పంగిడిగూడెంలో శ్రీకృష్ణుడి ఆలయం వద్ద నెలకొల్పి శ్రీ కనకదుర్గాదేవి విశేష పూజలు అందుకున్నారు గత మూడు సంవత్సరాలుగా కృష్ణుడి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి దసరా సంబరాలు అంబరాన్ని అంటే ఎలా నిర్వహిస్తుంటారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం అమ్మవారి నెలకొల్పే దసరా తొమ్మిది రోజులు విశేష పూజలు భజన కార్యక్రమాలు నిర్వహించారు అలాగే నేడు అమ్మవారిని పంగిడిగూడెం ఘనంగా ఊరేగింపు నిర్వహించారు గ్రామంలో వీధి వీధి తిరుగుతూ అమ్మవారు భక్తులను కటాక్షించారు గ్రామంలోకి వచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని హారతులు సమర్పించి ప్రసాదాలను స్వీకరించారు అలాగే అమ్మవారి ఆలయం వద్ద లడ్డు ప్రసాదమును వేలంపాట నిర్వహించగా పెరుగూడెం గ్రామానికి చెందిన యలమర్తి బాలకృష్ణ 6000 రూపాయలకు లడ్డు ప్రసాదమును వేలం పాటలో దక్కించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణను అభినందించి స్వామి వారి లడ్డూను అందజేశారు ఆలయ కమిటీ సభ్యులు గుంటూరు శ్రీను ఈ లడ్డు దాత ద్వారకాతిరుమల స్వీట్ షాప్ రాజా అని అందజేశారని తెలియజేశారు అమ్మవారి ఊరేగింపులో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## వైసిపి ఎంపీటీసీ కాంగ్రెస్‌లో చేరిక



ఏలూరు,మేజర్‌న్యూస్: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం కాట్రేనిపాడు మాజీ ఎంపీటీసీ మల్లెల వెంకటేశ్వరరావు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు సమక్షంలో చేరారు ఆయనతోపాటు పదిమంది వైసీపీ కార్యకర్తలు పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు వెంకటేశ్వరరావు ని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వై ఎస్ స్ షర్మిల రెడ్డి నాయకత్వంలో పూర్వ వైభవం వస్తుందని, అందుకు నిదర్శనం ఈ వైసీపీ పార్టీ నాయకులు అందరూ తిరిగి కాంగ్రెస్ గూటికి రావడం ఖాయమని అన్నారు. తద్వారా రాష్ట్రంలోకాంగ్రెస్‌పార్టీనిఅధికారులకు తీసుకు రావడానికి అందరం కూడా కంకణం గట్టుకుని కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయనతోపాటు వైసీపీకి చెందిన కార్యకర్తలు జాయిన్ అయ్యారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ దండు బోయిన చంద్రశేఖర్, ఏలూరుసిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ, సుంకర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 50 శాతం సబ్సిడీపై టార్పాలిన్లు అందించాలి

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకుల డిమాండ్**

ఉంగుటూరు,మేజర్‌న్యూస్ : ఖరీఫ్ పంట చేతికొచ్చే సమయంలో తుఫాన్లు, భారీ వర్షాలు వలన పంట మాసూళ్లకు ఇబ్బందులు వస్తున్నాయని, పంటను రక్షించుకునేందుకు రైతులకు, కౌలు రైతులకు 50 శాతం సబ్సిడీపై టార్పాలిన్లు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. సోమవారం కైకరంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన రైతు సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వం ఆర్భాట ప్రచారం చేస్తోందని, కానీ ఇంతవరకు రైతులకు టార్పాలిన్లు కూడా అందించలేకపోయారని విమర్శించారు. జిల్లాలో కొన్నిచోట్ల వరి విత్తన కోతలు జరుగుతున్నాయని, ప్రస్తుత తుఫాన్ నేపథ్యంలో కోసిన పంటను కాపాడుకునేందుకు రైతులకు ప్రభుత్వం వెంటనే టార్పాలిన్లు సరఫరా చేయాలని కోరారు. ధాన్యం



కొనుగోలుకు గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయని అధికారులు చెబుతున్నా చినిగిన పాత గోనె సంచులనే రైతు సేవా కేంద్రాల వద్ద ఉంచారని చెప్పారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కన్వీనర్ కొర్ని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగలో అభివృద్ధి,శంకుస్థాపన కార్యక్రమాలు





వీరవాసరం,మేజర్ న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండలంలోని గవరపాలెం, ఉత్తర పాలెం, నవుడూరు, కొనితివాడ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రానున్న ఐదు సంవత్సరాల్లో ఎన్‌డిఏ కూటమి పరిపాలనలో నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించి,అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సౌకర్యం,విద్యుత్, రహదారులు, మౌలిక అవసరాలను మెరుగుపరచడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. పల్లె పండుగలో భాగంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన జడ్పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు, ఎంపీపీ దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా హామీలన్నీ అమలు -ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు,మేజర్‌న్యూస్: ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా నెరవేరుస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు 19వ డివిజన్‌లోని కొత్తూరు ఇందిరమ్మ కాలనీలో 4 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి భూమిపూజా కార్యక్రమం జరిగింది. ఈ ఉపకేంద్రం ద్వారా 5వేల 6వందల ఇళ్ళకు విద్యుత్ అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఎమ్మెల్యే బడేటి చంటి భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే ఇందిరమ్మ కాలనీకి చెందిన పలువురు మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా,, వాటన్నింటినీ పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజలకిచ్చిన హామీలో భాగంగా కొత్తూరు ఇందిరమ్మ కాలనీలో సబ్ స్టేషన్ నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. పెరిగిన ప్రజా అవసరాలతో పాటూ, విద్యుత్ వినియోగాన్ని,లో ఓల్టేజ్ సమస్యని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దశలవారీగా పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తిచేస్తామన్నారు. వచ్చే మార్చి నాటికి టిడ్కో గృహాలు అందుబాటులోకి తెచ్చేందుకు కృషిచేస్తానన్నారు. ఇందులో భాగంగానే అన్నిసదుపాయాలు కల్పించేందుకుచర్యలు చేపట్టామన్నారు. నగరాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ప్రజాప్రతినిధులు చేసేప్రయా త్నానికి అధికారులు కూడా పూర్తిస్థాయిలో తోడ్పాటు నందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఎస్ఈ సాల్మన్‌రాజు, ఈఈ శశిధర్, ఈఈ ఆపరేషన్స్ కెఎం అంబేద్కర్, ఎడీఈ శ్రీనివాస్, ఎఈ రాంబాబు, టీడీపీ డివిజన్ ఇంచార్జ్ పైడి వెంకట్రావు,కార్పొరేటర్ యర్రంశెట్టి నాగబాబు, టిడిపి నాయకులు బెల్లపుకొండ కిషోర్, ఆర్నేపల్లి తిరుపతి, అమరావతి అశోక్, సీతయ్య స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి పనులతో గ్రామాలభివృద్ధి





### – జిల్లా కలెక్టర్ నాగరాణి,ఎమ్మెల్యే నాయకర్

**నరసాపురం,మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పనులను ఎక్కువగా చేయడం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.సోమవారం నరసాపురం మండలం మర్రితిప్ప గ్రామం బీసీ కాలనీలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అంతర్గత రోడ్లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, నరసాపురం నియోజకవర్గం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గ్రామాలలో అర్హులైన వారు ఉపాధి హామీ పనులు ఎక్కువ చేస్తే మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా గ్రామాలను ఎక్కువ అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులకు వెళ్లాలని సూచించారు. పల్లెలు అభివృద్ధి చెందాలన్న ఆలోచనతో ప్రభుత్వం పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం చేపట్టిందని, అందులో భాగంగా ఇక్కడ సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా తొలుత సీసీ రోడ్లు, డ్రెయిన్లు వంటి పనులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజా అవసరాలకు తగిన విధంగా మిగిలిన పనులు కూడా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించామని వివరించారు. రానున్న వారం రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నరసాపురం నియోజకవర్గం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ప్రభుత్వం పల్లెలను అభివృద్ధి చేయాలనే దృడ సంకల్పంతో సంకల్పంతో ఉందన్నారు. ఇప్పటికే జిల్లాలో గుర్తించిన పనులను నేటి నుండి ప్రారంభించి రానున్న జనవరి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా రహదారులు, డ్రైయిన్లు, క్యాటిల్ షేడ్స్ ఏర్పాటు తదితర పనులను చేపట్టడం ద్వారా గ్రామాభివృద్ధిని చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,డ్రైన్ లలో చెత్త వేయకుండా ఉండటం తద్వారా ఆరోగ్యంతో పాటు, ప్రజల కోసం ప్రభుత్వం చేసిన పనులు ఎక్కువ రోజులు మన్నికతో ఉంటాయన్నారు. గ్రామ ప్రజలు వీధిలైట్లు వెలగడం లేదని, మంచినీటి సరఫరా సరిగ్గా జరగటం లేదని, స్మశాన వాటిక ఇబ్బందిగా ఉందనిలో వోల్టేజ్ విద్యుత్ సమస్య ఉందని పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకోవడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, తహసిల్దార్ రాజరాజేశ్వరి, ఎంపీడీవో కృష్ణంరాజు, పంచాయతీరాజ్ డిఇ సత్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు,పంచాయతీరాజ్ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ రియల్ ఎస్టేట్ విజేతలు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రశాంత్ రియల్ఎస్టేట్స్ ఎస్ఎంఆర్ వారి విజయదశమి శుభాకాంక్షలుతో మొదటినెల లక్కీ డ్రాను స్థానిక తంగెళ్లమూడి ఏటి గట్టు రోడ్ లో ఉన్న శ్రీ సూర్య కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. వినూత్నంగా సభ్యులే లాటరీ తీసుకునే పద్ధతిలో ఐదుగురు సభ్యులు విజేతలయ్యారు. విజేత అయిన వారిలోశ్రీ ఈసెల్వి తుముడితపారా,మనోజ్ కుమార్ చౌదరి,ఎం.ఉషాలక్ష్మి,పి.జ్యోతి నలుగురు సభ్యులు 4 లక్షల రూపాయలకే 16 లక్షల రూపాయలు విలువ గల ఓపెన్ ప్లాట్ల ను గెలుచుకున్నారు. కడా వెంకట మహాలక్ష్మి (కె.కే.ఎస్ జ్యువెలర్స్ )వారు 4 లక్షల రూపాయలకే 35 లక్షల రూపాయలు విలువ గల అపార్ట్మెంట్ ఫ్లాట్ గెలుచుకున్నారు. కొత్త స్కీమ్‌లో చేరాలనుకునేవారు సంప్రదించవలెను. జగదీష్ 9397033178.



# పల్లె పండుగలో ఎమ్మెల్యే బొలిశెట్టి





**పెంటపాడు,మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు జనసేన పల్లెపోరులో ఊరు రా తిరిగి ప్రజల పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని శాసనసభ్యునిగా ఎన్నికైన అనంతరం పల్లె పండుగ పేరుతో ఏర్పాటు చేసిన గ్రామ సభల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు, ఆకుతీగ పాడు గ్రామాల్లో పల్లె పండుగ గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథి గా పాల్గొని ప్రసంగించారు. ప్రజా భాగస్వామ్యంతో అభివృద్ధి పనులను చేసేందుకు అందరూ ముందుకు రావాలన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు పార్టీలు, జెండాలు అని ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాజకీయ నాయకులు పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహాయ సహకారాలతో పల్లెల అభివృద్ధికి ఓ ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. పెంటపాడు గ్రామంలో సుమారు 25 లక్షల రూపాయలతో డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. నూతనంగా నిర్మించిన రెండు కాలువ రేవులను ఆయన ప్రారంభించారు. గతంలో తాను చైర్మన్ గా ఉన్నప్పుడు తాను విరాళాలు అందించి తర్వాత ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో గ్రామాల్లోనూ అభివృద్ధి పనులకు దాతల సహకారంతో నిర్దిష్టమైన ప్రణాళిక బద్ధంగా చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఏడిద శ్రీనివాస్, ఎండిఓ సిహెచ్ బాలాజీ వెంకటరమణ, ఎంపీపీ దాసరి హైమావతి, సర్పంచ్ తాడేపల్లి సూర్యకల, కసిరెడ్డి మధులత, దాసరి కృష్ణవేణి, పుల్లా బాబి, కీలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, కొనకళ్ల హరినాథ్, పాలూరి వెంకటేశ్వరరావు, లక్ష్మణ్ రెడ్డి, బుద్ధన బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## నరేగ నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపన



**మండవల్లి,మేజర్ న్యూస్:** మండవల్లి మండలంలో పలు చోట్ల సీసీ రోడ్లు శంకుస్థాపన జరిగింది.వివరాల్లోకి వెళితే మండలం లోని భైరవపట్నం,లింగాల కనుకొల్లు గ్రామాల్లో నరేగా నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్లు కైకలూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. కనుకోల్లు గ్రామంలో కీ.శే.శ్రీ రాయిగిరి ఆంజనేయులు సావిత్రి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు రాయగిరి రాము ఆర్థిక సయహాయంతో ఏర్పాటు చేసిన బస్ స్టాండ్‌ను ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపుల లాటరీ బందోబస్తు పర్యవేక్షించిన ఎస్పీ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో మద్యం షాపుల కేటాయింపు కోసం కొనసాగుతున్న లాటరీ ప్రక్రియను కొనసాగిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ. లాటరీ సజావుగా జరగడానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలోని 144 మద్యం దుకాణాలకు లాటరీ విధానము ఏలూరు పట్టణం లో చలసాని గార్డెన్స్ నందు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం జిల్లా ఎస్పీ సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు, ఆదేశాలను ఇచ్చారు. సజావుగా, లాటరీ పారదర్శకంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని, సిబ్బంది అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు కానీ, ట్రాఫిక్ కానీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ పాటు ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్,ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,ఆది ప్రసాద్ ,సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి : కమిషనర్ అంజయ్య



**నరసాపురం, మేజర్ న్యూస్:** మున్సిపల్ కమిషనర్ యం.అంజయ్య సోమవారం అన్న క్యాంటీన్‌లో 5 రూపాయలకే అందించే అల్పాహారాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం అల్పాహారంచేసి అన్నక్యాంటీన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు జరుగుతున్న అన్నక్యాంటీన్లో నాణ్యత ప్రమాణాలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో తెల్లవారు జామున స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా పలు వార్డులలో పర్యటించి డ్రైనేజీ సమస్యలను అడిగి తెలుసుకుని పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ మల్లాడి శేష వేణి,మున్సిపల్ సిబ్బంది సానిటరి ఇన్స్పెక్టర్ ప్రసాద్ కిషోర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి : డిఆర్ఓ



**భీమవరం, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కర రావు అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేటు మీకోసం సమావేశ మందిరం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావుతో పాటు జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు,డి.ఎం సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో భాగంగా ప్రజల నుంచి వచ్చే వినతులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ప్రజలు అందించే వినతులను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని, తదుపరి నాణ్యమైన రీతిలో పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయి పర్యటన చేసి సమస్య పూర్వాపరాలు తెలుసుకొని ఫిర్యాదుదారు సంతృప్తి చెందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పిజి ఆర్ ఎస్ (మీ కోసం) నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, అర్జీల పరిష్కారానికి మార్గదర్శకాలను తప్పక పాటించాలన్నారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదు మరల రాకుండా అధికారులు అత్యంత బాధ్యతతో చక్కని పరిష్కారం చూపాలని డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు అన్నారు. మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 114 అర్జీలు వచ్చాయి, వాటిలో కొన్ని సమస్యలు ఇలా ఉన్నాయిలి.నా స్వార్జితం ఆస్తిని కుమారుడు, కోడలు ఆక్రమించుకుని దౌర్జన్యంగా తమ పేరుపై రాయాలంటూ మానసికంగా శరీరకంగా ఇబ్బందులు గురిచేస్తున్నారని అత్తిలికి చెందిన నమ్మి మహాలక్ష్మి ఫిర్యాదు చేశారు. మంచినీటి చెరువుని ఆనుకొని రొయ్యల చెరువు సాగు చేయడం వలన త్రాగునీరు కలుషితమై కనీసం వాడకం నీటికి కూడా ఉపయోగము లేకుండా చెరువు కలుషితమైపోయినదని వెంటనే చర్యలు తీసుకుని మంచినీటి చెరువును కాపాడాలని ఇరగవరం మండలం పొదలాడ గ్రామం నుండి డి. భాస్కరరావు, డి.కృష్ణ కుమార్,100 మంది గ్రామస్తులు ఫిర్యాదు చేశారు,తణుకు మండలం నుండి ఇంటి స్థలం కొరకు కదిరి లక్ష్మి మీకోసంలో దరఖాస్తు చేసుకున్నారు. యలమంచిలి మండలం వైవి లంక గ్రామం నుండి కొప్పాడి దుర్గ వికలాంగురాలు ఇంటి స్థలం కొరకు దరఖాస్తు చేసుకున్నారు.ఆకివీడు మండలం దుంపగడప గ్రామం నుండి రావిశెట్టి అన్నపూర్ణ దివ్యాంగురాలు పోలియోతో బాధపడుతున్నాను, ప్రభుత్వం ఇచ్చే 6 వేలు రూపాయలు పెన్షన్ మందులు ఖర్చులకు సరిపోవడం లేదు ప్రభుత్వం అందిస్తున్న 15 వేలు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు విద్యుత్ శాఖలో కంట్రోల్ రూమ్‌లు

**ఏలూరు,మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో అల్పపీడనం కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేసిన పర్యవేక్షక ఇంజనీర్ పి.సాల్మన్ రాజు ఏలూరు నందు ఫోన్ నెం.తో 9440902926 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎటువంటి విపత్కర పరిస్థితులనైన ఎదుర్కొనేందుకు అధికారులు సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, గౌరవ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకుగాను జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం, విద్యుత్ భవన్. ఆర్. ఆర్.పేట, ఏలూరు నందు 9440902926 నెంబర్ తో 24 గంటలపాటు 3 షిఫ్టులలో పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వర్షాల కారణంగా 'తెగిపడిన విద్యుత్ వైర్లను గాని, తడిసిన విద్యుత్ స్తంభాలను గాని, విద్యుత్ వైర్ల పై తెగిపడిన చెట్ల కొమ్మలను గాని ప్రజలు నేరుగా తాక వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. వీలైనంత వరకు రబ్బరు చెప్పులను ధరించడం శ్రేయస్కరం. వ్యక్తిగత భద్రత ముఖ్యమని, అన్నింటి కన్నా ప్రాణం మరింత ముఖ్యమైనదని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్, పి.సాల్మస్ రాజు తెలియ జేశారు. వర్షలు కారణముగా ఏదైనా విద్యుత్ అంతరాయము లేదా సమస్య తలెత్తినచో దగ్గరలో గల విద్యుత్ సెక్షన్ ఆఫీసునకుగాని, టోల్ ఫ్రీ నంబరు 1912కుగాని కంట్రోల్ రూమ్, సర్కిల్ ఆఫీస్, ఏలూరు నెంబర్-9440902926 నకు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకొన్న సమస్య వెంటనే పరిష్కరించబడునన్నారు.

# జనసేనలో 150 మంది నాగవంశ సంక్షేమ సంఘ సభ్యుల చేరిక




**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీకి రోజురోజుకు ప్రజల నుంచి ఆదరణ పెరుగుతుందని ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. సోమవారం నాగవంశ సంక్షేమ సంఘం ఏలూరు నాయకులు సుమారు 150 మంది ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, జిల్లా సెక్రటరీ వెంకట్రావు, ఏలూరు సంఘ అధ్యక్షులు సత్యనారాయణ, ఏలూరు సంఘ సెక్రటరీ వెంకట రావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో రెడ్డి అప్పల నాయుడు చే జనసేన పార్టీలోకి జాయిన్ అయ్యారు. మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్,జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని, దీనిలో భాగంగానే ఏలూరు నగరంలో నాగవంశ సంక్షేమ సంఘం నాయకులు సుమారు 150 మంది జనసేన తీర్థం పుచ్చుకున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం, యువతీ యువకుల భవిష్యత్తు కోసం, రాష్ట్ర అభివృద్ధికి గతంలో ఉన్న అరాచక ప్రభుత్వంపై పవన్ కళ్యాణ్ నిర్విరామంగా పోరాడారని ఆయన తెలిపారు. కూటమి నాయకులు అనునిత్యం ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని, జనసేన పార్టీలోకి చేరిన యువతీ యువకులు అందరికీ శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు. వారికి ఎప్పుడూ ఎటువంటి అవసరం వచ్చిన పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రం లో గత ఐదేళ్లుగా ఉన్న సైకో ప్రభుత్వం అంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. 2024 ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేశారని,దీని కారణంగానే జనసేన,టిడిపి, బిజేపీ పార్టీల కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. జాయిన్ అయిన వారిలో నాగవంశ సంక్షేమ సంఘాల నాయకులు కె.ప్రసాద్,బాలకృష్ణ,కె.సుబ్బు,దుర్గా,శివ, వంశీ,శేఖర్, సుధా, పండు, గురిలింగం, శ్రీను, షణ్ముఖ,జగన్, బాలు,గణేష్, సురేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సిరిపల్లి ప్రసాద్, ఏలూరు నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు, మీడియా ఇంచార్జి జనసేన రవి, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు,బుద్ధా నాగేశ్వరరావు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# సమాచార చట్టం ద్వారా న్యాయం జరగాలి



**కైకలూరు, మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టం ద్వారా రాచపట్నం గ్రామ పంచాయతీకి సంబంధించి 2014 నుండి 2024 వరకు పంచాయతీకి,రెవెన్యూ కు సంబంధించి జరిగిన పనులు ఇళ్ళ స్థలాలు, ఇంటి పన్నులు,పంచాయతీకి వచ్చిన నిధులతో చేపట్టిన పనుల వివరాలు, వాటియొక్క ఓచర్స్, అనర్హులకు ఇళ్ళ స్థలాల కేటాయింపు తదితర అంశాలపై పూర్తి వివరాలు కోరుచూ కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కైకలూరు మండల స్థాయి ఈవోపిఆర్డీ,తహశీల్దార్ వారిని స.హ చట్టం ద్వారా వివరాలను కోరిన ఎన్డీయే కూటమి నాయకులు మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసిపల్లి సతీష్ ఖన్నా, గ్రామ నాయకులు బత్రాజు రాజేష్, మానికొండ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఏఎస్పి



**పెదవేగి,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గా పదవి బాధ్యతలను స్వీకరించిన ఎన్ సూర్యచంద్రరావు పెదవేగి డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రిన్సిపాల్ హెూదాలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ క్లాస్ రూములను,డ్రిల్ నిర్వహించే గ్రౌండ్లను,డిటిసి పెదవేగిలో నిర్వహించే ట్రైనింగ్ వివరాలు గురించి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ట్రైనింగ్ సందర్భంగా సిబ్బందికి కల్పించే వసతులను గురించి వారికి కావలసిన సదుపాయాలను గురించి అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు పెదవేగి ట్రైనింగ్ సెంటర్ నందు ఏఏ అంశాలలో ట్రైనింగ్ ఇచ్చినది ఇంకా ఏ అంశాలలో ట్రైనింగ్ ఇవ్వాలి అనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు జులై నెల నుంచి భారతదేశం అంతటా మార్పు చెందిన చట్టాలను గురించి ఎంతమందికి ట్రైనింగ్ ఇచ్చిన విషయాల గురించి సిబ్బంది నీ అడిగి తెలుసుకున్నారు. జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌తో పాటుగా డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్‌లో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐలు విజయకుమార్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ వాహనం ఢీకొని యువకుని మృతి





**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** మండలానికి చెందిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో సోమవారం మృతి చెందాడు మండలంలోని రుద్రం కోట గ్రామానికి చెందిన గాదె అనిల్ కుమార్ (28) తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం పురుగుమందుల షాపులో పనిచేస్తున్నాడు.స్వగ్రామం రుద్రం కోటలో నివసిస్తున్న తల్లి దండ్రుల యోగ క్షేమాలు తెలుసుకొని తిరిగి భద్రాచలం ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తుండగా మార్గ మధ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గన్నవరం గ్రామశివారులో ఎదురుగా వస్తున్న గ్యాస్‌వాహనం డీ కొనడంతో అనిల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అకస్మాత్తుగా జరిగిన ఈ రోడ్డు ప్రమాదం వలన మృతుని కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది.

# ఫ్లోరైడ్ నీటిని శుద్ధి చేసి అందించండి




**- రోగల బారిన ప్రజలు పడుతున్నారు**
**- దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** గిరిజన గ్రామాల్లో గ్రామ పంచాయతీలు అందిస్తున్న తాగునీటిలో ఫ్లోరైడ్ అధిక శాతం ఉండటంతో ఎముకలు అరుగుదలతో పాటు ఇతర వ్యాధులకు ప్రజలు గురవుతున్నారని,శుద్ధి చేసి నీటిని కొనుక్కునేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ ఉదయబాస్కర కాలనీలో త్రాగు నీటిలో సుద్ధ( ఫ్లోరైడ్) వస్తుందని ఆ నీరు తాగటం వలన ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. ఇలాంటి నీళ్ళు తాగటం వలన ఎముకులు పెలుసు బారి కాల్షియం తగ్గిపోతుందని పేగుపూత,టైపాయిడ్ వంటి రోగాలు వచ్చే అవకాశం ఎక్కువ ఉందని అన్నారు. ఇక్కడి ప్రజలు మంచి నీళ్ళ కోసం సమీపంలో ఉన్న పొలాల్లో బోర్ల వద్దకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం పోలవరం నియోజక వర్గంలో ఉన్న అన్ని పంచాయతీలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మౌలిక సదుపాయాల కల్పన కోసం పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.23 కోట్ల కేటాయించారని గుర్తు చేశారు. ఆ నిధులను మౌలిక సదుపాయాల కల్పన లో భాగంగా ప్రత్యేకంగా గిరిజన గ్రామాల్లో సురక్షిత మంచి నీరు అందించాలని డిమాండ్ చేశారు. అధికారుల పర్యవేక్షణ వైఫల్యం వల్ల గ్రామాల్లో ఇప్పటికీ కూడా (ఫ్లోరైడ్ )సుద్ధతో కూడిన నీళ్ళు త్రాగవలసిన పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. వేలేరు పాడు, కుకునూర్ మండలాల గిరిజనులు ఇంకా గ్రామాల్లో వాగులు కాలువలులో నీళ్ళు తాగేటి పరిస్థితి ఉందని దీనివల్ల భయంకరమైన మలేరియా డైయేరియ టి.బి వంటి వ్యాధులు భారిన పడి చని పోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. కావున ఐటీడీఏ ఉన్నత అధికారులు దృష్టి సారించి సురక్షిత మంచి నీరు అందించి గిరిజన ప్రాంతాల్లో సమస్యను పరిష్కరించాలని కోరారు. తాటియాకుల గూడెం గ్రామం హరిజన వాడలో సుద్ధ నీరు వస్తుందని తాగటానికి అనుకూలంగా లేక పోవడంతో ప్రజలు జీలుగుమిల్లిలో ఉన్న వాటర్ ప్లాంట్ల నుంచి మంచి నీరు కొనుక్కొని తాగుతున్నారని అన్నారు2014లో తెలుగుదేశం ప్రభుత్వంలో సమస్యను అప్పటి ఎంఎల్ఏ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద వాటర్ ప్లాంట్‌కు రూ.2.80 లక్షలు మంజూరు చేశారు. ఆ నగదుతో వాటర్ ప్లాంట్‌కు అవసరమైన మెటీరియల్ సమకూర్చారు కానీ ఉపయోగంలోకి తీసుకురాలేదు వాటిని ప్రభుత్వ అధికారులైన ప్రజా ప్రతి నిధులైన ఉపయోగంలోకి తీసుకు వస్తే దళితులకు సురక్షిత నీరు అందించిన వారు అవుతారని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ,ఎస్టి అభ్యర్థులకు డిఎస్‌సి పరీక్షకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్

**- అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్ నందు 'జ్ఞానభూమి పోర్టల్ నందు ఈనెల 21 తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాలి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచితంగా డిఎస్సీ శిక్షణ ఇవ్వనున్నట్టు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వి. జయప్రకాష్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో డీఎస్సీ పరీక్షకు హాజరవుతున్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచితంగా వసతితో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఇందుకు టెట్ అర్హత కలిగి ఉండి వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలలోపు ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ లోపు జ్ఞానభూమి వెబ్ సైట్ లో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఈనెల 27న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తామన్నారు. అందులో అర్హులైన అభ్యర్థులను మెరిట్ లిస్ట్ ప్రకారం ఉచిత డీఎస్సీ,శిక్షణకు ఎంపిక చేకస్తామని వెల్లడించారు. ఇతన వివనాలరే www.jnanabhumi. ap.gov.in వెబ్ సైట్లో పరిశీలించాలని వారు కోరియున్నారు.

## గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వం అజెండా

ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్



**కామవరపుకోట, మేజర్ న్యూస్:** తడికలపూడి సిసి రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్ కుమార్ పాల్గొన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందడుగులు వేస్తుందని వివరించారు. రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్న ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.సీఎం నారా చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం వేగంగా దూసుకుపోతుందని .ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగకు రూ.4,500 కోట్లు

**- 30 వేల అభివృద్ధి పనులు - మంత్రి కొలుసు పార్థ సారధి**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** 'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్ల రూపాయలతో 30 వేల అభివృద్ధి పనులను గ్రామాలలో చేపడుతున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. 'పల్లె పండుగ' కార్యక్రమంలో నూజివీడు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. పోతురెడ్డిపాలెంలో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు సోమవారం మంత్రి పార్థసారధి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమనే పూజ్య బాపూజీ ఆశయాల మేరకు గ్రామాల అభివృద్ధికి 'పల్లె పండుగ' కార్యక్రమం చేపట్టామన్నారు. గ్రామాలలో త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజ్, వంటి మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించి, పల్లెసీమలను ప్రగతి సీమలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'పల్లె పండుగ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి,ఆయా గ్రామాలకు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకుని, వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పల్లె పండుగ పంచాయతీల వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని 547 గ్రామ పంచాయతీ లలో 1,917 పనులను రూ.121.57



కోట్ల అంచనాతో ఉపాధి హామి పథకం పనులను చేపట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా తొలుత సీసీ రోడ్లు, డ్రెయిన్లు వంటి పనులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజా అవసరాలకు తగిన విధంగా మిగిలిన పనులు కూడా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించామని వివరించారు. రానున్న వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు ఓగిరాల తండా గ్రామంలో, వెంకటాయపాలెంలో, మిట్టగూడెం, పడమర దిగవల్లి గ్రామాలలో సిసి రోడ్డు పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాతిరాజ్ ఈఈ బాపురెడ్డి, రెవిన్యూ, వివిధ శాఖల అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ఏలూరు కార్పొరేషన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**08812-232101 08812-222200**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రస్తుతం వాతావరణం ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా రాబోవు రోజుల్లో ఏర్పడు భారీ వర్షాలు దృష్ట్యా ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యము కలుగ కుండా తగు సహాయము నిమిత్తము ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థము కంట్రోల్ రూమ్ ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని నగరపాలక సంస్థ కమిషనర్ భాను ప్రతాప్ తెలిపారు.ప్రజలకు ఏదైనా సహాయ సహకారములు పొందవలెనన్న 08812-232101,08812-222200 టోల్ ఫ్రీ నెంబర్‌కు సంప్రదించవచ్చునన్నారు.

## ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ



**కైకలూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా కైకలూరు మండలంలో తామరకొల్లు గ్రామంలో సి సి రోడ్లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాసరావు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కైకలూరులోని ఎన్జీవో స్ కాలనీలో నరేగా నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. జనసేన పార్టీ నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబీ) తెలుగు రాష్ట్ర యువత కార్యదర్శి పూల రాజి తెలుగుదేశం పార్టీ నాయకులు పెనుమత్స త్రినాధ్ రాజు పేరిచర్ల వినయ్ వర్మ గొర్రిల బేబీ తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదుకు కూటమి నేతలు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే బొలిశెట్టి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు**




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కూటమి నాయ కుల, కార్యకర్తల సమావేశంసోమవారం నిర్వహించారు. ఈకార్య క్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, టిడిపి ఇంచార్జ్ వలవల బాబ్జి, రాజశేఖర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టిశ్రీనివాస్ మాట్లాడు తూరానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లను నమోదు చేయించడంలో కూటమి నాయకులు ముందుండాలని మారిశెట్టి ప్లాజా నందు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటు నమోదుపై అవగాహన సమావేశంలో తెలిపారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల్లో విజయమే లక్ష్యం కావాలని ఎలాంటి నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వద్దని నాయకులకి కార్యకర్తలకి సూచించారు.ఈ ఎమ్మెల్సీ ఓటు హక్కును రెండు విధాలుగా ఆన్లైన్, ఆఫ్లైన్లో నమోదు చేసుకోవచ్చని సూచించారు.డిగ్రీ పాసైన ప్రతి ఒక్కరూ ఓటుకు అప్లై చేసుకోవాలని బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.మంతెన రామరాజు, బాబ్జి పలువురునాయకులు ఓటర్లునమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో కూటమినాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.